క్లుప్తంగా

విద్యార్థికి అభినందన



నారాయణపేట రూరల్: జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోని మోటర్ వెహికల్ సెక్షన్‌లో డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న హెడ్‌కానిస్టేబుల్ కృష్ణయ్య కుమారుడు మనోజ్ నీట్‌లో ర్యాంకు సాధించాడు. ఈ మేరకు ఆల్ ఇండియాలో 10వేలు, తెలంగాణలో 2079వ ర్యాంకు రావడంతో నాగర్‌కర్నూల్ జిల్లా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు వచ్చింది. ఈ మేరకు బుధవారం ఎస్పీ ఎన్.వెంకటేశ్వర్లు తన క్యాంప్ కార్యాలయానికి పిలిపించుకుని అభినందించారు.

'గృహలక్ష్మి' అర్హులకు కేటాయించాలి

మరికల్: అర్హులైన పేదలకు అందించిన గృహలక్ష్మి పథకంలో అధికార పార్టీ నాయకులు అవినీతికి పాల్పడితే ఊరుకోమని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, నాయకులు కొండయ్య బుధవారం ఒక ప్రకటనలో అన్నారు. మండలంలో వందలాదిమంది ఇళ్లులేని పేదలు ఉన్నారని వారికే ఇళ్లు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. అధికార పార్టీకి చెందిన వారికి గృహలక్ష్మి పథకం కింద ఇళ్లు కేటాయిస్తామంటే చూస్తు ఊరుకోమని హెచ్చరించారు.

సోషల్‌మీడియాపై ప్రత్యేక నిఘా

నర్వ: ఎస్పీ ఆదేశాలమేరకు మండలంలో సోషల్‌మీడియాపై ప్రత్యేక నిఘా ఉంటుందని ఎస్ఐ కురుమయ్య బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మత ఘర్షణలు, విద్వేషాలు రెచ్చగొట్టేలా వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించేలా పోస్టులు పెట్టేవారిని పట్టుకునేందుకు ప్రత్యేక దృష్టిసారించామన్నారు. వాట్సాప్ గ్రూప్‌లో వివాదస్పద పోస్టులకు గ్రూపు అడ్మిన్‌పై చర్యలుంటాయన్నారు. వాట్సాప్ యూజర్స్, సోషల్‌మీడియా, వాడేవ్యక్తులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

నేడు గొర్రెల పంపిణీ

నర్వ: ప్రభుత్వం అందించిన గొర్రెల పంపిణీ కార్యక్రమం నేడు కొత్తపల్లిలో నిర్వహిస్తున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటలకు ప్రారంభించే ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి హాజరవుతున్నారన్నారు. స్థానిక మల్లిఖార్జున స్వామి కుర్వసంఘం సభ్యులకు మొత్తం 30యూనిట్లు పంపిణీ చేస్తున్నారన్నారు. మండల ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు హాజరై విజయవంతం చేయాలన్నారు.

పేట కాంగ్రెస్ టిక్కెట్ ఎర్రశేఖర్‌కు ఇవ్వాలి

మరికల్: పేట నియోజకవర్గం కాంగ్రెస్ టిక్కెట్ ఎర్ర చంద్రశేఖర్‌కు ఇవ్వాలని ముదిరాజ్ సంఘం మండల నాయకులు రామకృష్ణ, ఆంజనేయులు, సత్యన్న అన్నారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. నియోజకవర్గంలో అత్యధిక ముదిరాజ్‌ల ఓటు బ్యాంక్ ఉందని ఈ విషయాన్ని కాంగ్రెస్ అదిస్థానం దృష్టిలో ఉంచుకొని శేఖర్‌కు టిక్కెట్ ఇస్తే గెలుపు ఖాయమన్నారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పేట నియోజకవర్గం టిక్కెట్‌ను ఎర్రశేఖర్‌కు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మొగులప్ప, శేఖర్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆపరేటర్లు లేక.. సరఫరా కాక

- కొత్త సబ్‌స్టేషన్లు ప్రారంభించి ఐదేళ్లు
- నేటికి విద్యుత్ సరఫరా కాని వైనం
- లో ఓల్టేజీతో కాలుతున్న మోటార్లు



ముళ్లచెట్లలో అప్పంపల్లి 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్

మరికల్: గత 2018 ఎన్నికల హడావుడిలో కొత్తగా ఏర్పాటు చేసిన 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్లను ప్రారంభించారు. కానీ, మళ్లీ ఎన్నికలు వస్తున్నా అవి ప్రారంభం కాకపోవడం శోచనీయం. ఐదేళ్ల క్రితం ప్రారంభించిన సబ్‌స్టేషన్లు అడిగే వారు లేక ప్రస్తుతం ముళ్లపొదల్లో శిథిలావస్థకు చేరగా.. విలువైన సామగ్రి చోరీకి గురవుతోంది. ఫలితంగా లో ఓల్టేజీ సమస్యతో వ్యవసాయ మోటార్లు కాలిపోతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

ఎక్కడెక్కడ అంటే..

జిల్లాలోని మరికల్, ధన్వాడ మండలాల్లో వెంకటాపూర్, అప్పంపల్లి, గున్ముక్ల, మక్తల్ మండలం గుడిగండ్ల, జలాల్‌పూర్, దామరగిద్ద మండలం విఠలాపూర్ గ్రామాల్లో 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేశారు. ఇందుకు గాను ఒక్కోదానికి రూ.1.70 కోట్లతో పనులు పూర్తిచేశారు. అప్పట్లో ఎన్నికల సమయం దగ్గర పడటంతో ప్రభుత్వం 2018 ఆగస్టు 12న అప్పటి ఎంపీ జీతేందర్‌రెడ్డి చేతులమీదుగా వీటిని ప్రారంభించారు. సబ్‌స్టేషన్లకు స్థలం ఇచ్చిన భూ యజమాని ఇంట్లో ఒకరికి ఆపరేటర్లను నియమించి వెంటనే సబ్‌స్టేషన్ల పరిధిలోని రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని ట్రాన్స్‌కో అధికారులను ఆదేశించారు. అప్పంపల్లి సబ్‌స్టేషన్‌కు స్థలం ఇచ్చిన కుటుంబంలో ఒకరిని ఆపరేటర్‌గా నియమించి వెంకటాపూర్ సబ్‌స్టేషన్ నడిపిస్తున్నారు. గున్ముక్ల సబ్‌స్టేషన్‌కు స్థలం ఇచ్చిన ఇంట్లో ఒకరికి ఆపరేటర్‌గా నియమించి గోటూర్ సబ్‌స్టేషన్‌లో నియమించారు. మిగతా ఎక్కడా ఆపరేటర్లను నియమించకపోవడంతో సబ్‌స్టేషన్ల నుంచి విద్యుత్ సరఫరాకు నోచుకోవడం లేదు.

మరికల్, నారాయణపేట నుంచే..

అప్పంపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో 450, వెంకటాపూర్‌లో 543, గున్ముక్లలో 875, గుడిగండ్లలో 645, కొల్లంపల్లిలో 578, జలాల్‌పూర్‌లో 469, విఠలాపూర్ పరిధిలో 543 వ్యవసాయ మోటార్ల సర్వీస్‌లు ఉన్నాయి. వీటికి మరికల్, నారాయణపేట 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ల నుంచి విద్యుత్ సరఫరా కావడం వల్ల తరుచుగా లో ఓల్టేజీ సమస్య ఏర్పడుతుంది. దీంతో వ్యవసాయ బోరు మోటార్లు కాలిపోతుండటంతో రైతుల ఆందోళన మేరకు కొత్తగా సబ్‌స్టేషన్లను ఏర్పాటు చేశారు. వాటిని ప్రారంభించి ఆపరేటర్లను నియమించకపోవడంతో సమస్య తీరడం లేదు. ఆపరేటర్లను నియమించి నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు.

కలగానే కొండాపూర్..

ధన్వాడ మండలం కొండాపూర్ శివారులో 2013లో 132/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌కు స్థలం కేటాయించగా.. అప్పటి ప్రజాప్రతినిధులు శంకుస్థాపన చేశారు. అయితే సబ్‌స్టేషన్‌కు కేటాయించిన స్థలంలో రాజకీయ రంగు పులుముకోవడంతో పెండింగ్‌లో పడింది. అదే స్థలంలో సబ్‌స్టేషన్ నిర్మించాలని ఓ పార్టీ నాయకులు కోర్టును ఆశ్రయించారు. అలాగే మరికల్ మండలం కన్మనూర్‌లో 33/11 కేవీ సబ్‌స్టేషన్ పనులు సాగుతుండగా.. పూసల్‌పహాడ్‌లో 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌కు స్థలం కేటాయించినా శంకుస్థాపన చేయలేదు.

అడిగే వారు లేక..



అప్పంపల్లి శివారులో కొత్తగా ఏర్పాటుచేసిన 33/11 కేవీ విద్యుత్‌సబ్‌స్టేషన్ ఐదేళ్ల క్రితం ప్రారంభించారు. కానీ, ఆపరేటర్లను నియమించకపోవడంతో విద్యుత్ సరఫరా కావడం లేదు. దీంతో సబ్‌స్టేషన్‌లో ముళ్లచెట్లు పెరగడంతో పాములు సంచరిస్తున్నాయి. అడిగే దిక్కులేక సబ్‌స్టేషన్‌లో విలువైన సామగ్రిని దోచుకెళ్లారు. ట్రాన్స్‌కో అధికారులు స్పందించి ఆపరేటర్లను నియమించి విద్యుత్ సరఫరా చేయాలి.

– తిరుపతిరెడ్డి, సర్పంచ్, అప్పంపల్లి

ఈనెలాఖరు వరకు..

కొత్తగా ఏర్పాటు చేసిన 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్లలో ఈ నెలాఖరు నాటికి ఆపరేటర్ల నియామకం చేపట్టి సమస్యను పరిష్కరిస్తాం. ఇప్పటికే అర్హులైన వారి నుంచి దరఖాస్తులు తీసుకున్నాం. వాటిని పరిశీలించి నియామకం చేస్తాం. అలాగే సబ్‌స్టేషన్‌లో ముళ్లచెట్లను తొలగించి, మరమ్మతు చేసి విద్యుత్ సరఫరా జరిగేలా చూస్తాం.

– నందకిశోర్, ఏడీఏ, నారాయణపేట

గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలి



మాట్లాడుతున్న ఎంపీడీఓ రమేష్

ఊట్కూరు: గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని ఎంపీడీఓ రమేష్ కోరారు. బుధవారం మండల పరిషత్ భవనంలో గ్రామ కార్యదర్శులచే ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాలు కురుస్తుండడంతో పలుగ్రామాల్లో మలేరియా, డెంగీ తదితర విషపు జ్వరాలు వస్తున్నాయని తెలిపారు. గ్రామాల్లో దోమల బెడద నివారించడానికి పారిశుద్ధ్య పనులతోపాటు విధిగా ఫాగింగ్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీఓ లక్ష్మి నర్సింహరాజు, గ్రామ కార్యదర్శులు హరినాథ్, సుమలత, లక్ష్మినారాయణ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



ఇంటింటి సర్వేలో పాల్గొన్న సాయిరాం

ఊట్కూరు: ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమల నివారణకు దోమతెరలను వాడాలని డా సాయిరాం గ్రామస్తులకు సూచించారు. బుధవారం మండలంలోని ఏర్గాట్‌పల్లిలో ప్రత్యేక వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు.. వారంరోజుల క్రితం గ్రామానికి చెందిన హేమంత్ కుమార్ అనే బాలుడికి డెంగీజ్వరం రావడంతో నీలోఫర్ ఆస్పత్రిలో చికిత్సకు తరలించినట్లు తెలిపారు. ఈ విషయమై ప్రత్యేక వైద్యశిబిరం ఏర్పాటు చేసి గ్రామంలో రక్త నమూనాలను సేకరించారు. అలాగే ఇంటింటికి వెళ్లి ఫీవర్ సర్వేను చేపట్టారు. జ్వరంతో బాధపడితే వెంటనే వైద్యులను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో ల్యాబ్‌టెక్నీషియన్ ప్రహ్లాద్, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



కృష్ణాలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న నాయకులు



మాగనూర్‌లో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న నాయకులు

కృష్ణా: మండలానికి చెందిన ఉపాధ్యాయులు నల్లె శివరాజ్, వినోద్ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడంతో వారికి బుధవారం మండలంలోని ఖాన్‌దొడ్డి ప్రాథమిక పాఠశాలలో గ్రామ నాయకులు, తోటి ఉపాధ్యాయుల బృందం పూలమాల శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు వీరిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ నూకలి తిప్పయ్య, శ్రీనివాసులు, ఉపాధ్యాయులు రాఘవేంద్ర, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మాగనూర్: ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు సాధించిన వారిని మండలంలోని నేరడుగం పాఠశాలలో వెంకటయ్య, దీప, స్వప్న శ్రీవాణి, పావనీలను పీఆర్టీయూటీఎఫ్ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. కార్యక్రమంలో నోడల్ అధికారి వెంకటయ్య, హెచ్ఎం నర్సింహులు, నరేందర్, తిమ్మన్న, బాల్‌రాం, శివరాజప్ప, లక్ష్మారెడ్డి, రమేష్, వెంకటేష్, శ్రీనివాసులు, భవ్యశ్రీ, పాల్గొన్నారు.

ఊట్కూరు: మండలంలోని బాలుర ఉన్నతపాఠశాలలో బుధవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడంతో వారికి పూలమాల శాలువాతో సన్మానించారు. సర్పంచ్ సూర్యప్రకాష్‌రెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయులు లింగారెడ్డి, సురేష్, లింగం, కృష్ణయ్య, జనార్ధన్‌రెడ్డి, రాములు, పీఆర్టీయూ జిల్లా గౌరవ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, వంశీచందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు టెట్ మోడల్

నారాయణపేట రూరల్: తపస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో జిల్లాలో టెట్‌కోసం ప్రిపేర్ అవుతున్న అభ్యర్థుల సౌకర్యార్థం ఆన్‌లైన్ టెట్ మోడల్ నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు శేర్‌కృష్ణారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం 10గంటలనుంచి 12.30గంటల వరకు జరుగుతుందని చెప్పారు. వివరాలకు 9440335344ను సంప్రదించాలన్నారు.

సామాజిక అంశాలపై అవగాహన ఉండాలి



మద్దూర్‌లో అవగాహన కల్పిస్తున్న షీటీం ఎస్ఐ



చోరీలపై అవగాహన కల్పిస్తున్న పోలీసులు

మద్దూరు: విద్యార్థులు సామాజిక అంశాలపై అవగాహన కల్గి ఉండాలని షీటీం ఎస్ ఇందిర తెలిపారు. బుధవార మండలంలోని నిడ్జింత ఉన్నతపాఠశాలలో విద్యార్థినులకు సైబర్‌నేరాలు తదితర అంశాలపై అవగాహన నిర్వహించారు. సమాజంలో సామాజిక రుగ్మతలైన అంటరానితనం, బాల్య వివాహాలు తదితర అంశాలను వివరించారు. ఎవరైనా వేధింపులకు గురిచేసినా, అత్యవసర సమయాల్లో షీటీం నెంబర్ 8712670398కు సమాచారమివ్వాలన్నారు. షీటీం పోలీసులు బాలరాజు, సమిన, లయాక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మరికల్: తాళం వేసిన ఇళ్లను టార్గెట్‌చేసి చోరీలు చేసే అవకాశం ఉందని గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని ఏఎస్ఐ శంకరయ్య అన్నారు. మండలంలోని మాధవరంలో బుధవారం సాయంత్రం ఇటీవల తరుచుగా జరుగుతున్న చోరీలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో ఎవరైన వివిధ శుభాకార్యలకు, ఇతర గ్రామాలకు వెళ్లేముందు తమఇంటికి తాళం వేసిన విషయాన్ని పక్కంటి వారికి, లేదా పోలీసులకు సమాచారమివ్వాలని సూచించారు. బీమ్లానాయక్, రమేష్‌నాయక్, తిరుపతిరెడ్డి, రూక్యనాయక్, సురేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

హెచ్‌ఎంపై చర్యలు తీసుకోవాలి



కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు

ఊట్కూర్: మండలంలోని బాలురు ఉన్నతపాఠశాలలో ఉర్దూమీడియం విద్యార్థుల స్కాలర్‌షిప్ విషయంలో నిర్లక్ష్యం వహించిన హెచ్‌ఎంపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సాయికుమార్ డిమాండ్ చేశారు. బుధవారం ఎస్ఎంసీ చైర్మన్ వాహిద్ హుసేన్ ఆధ్వర్యంలో విద్యార్థులు కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. విషయం తెలుసుకున్న పీడీఎస్‌యూ నాయకులు వారికి మద్దతు తెలిపి మాట్లాడారు.. ప్రభుత్వం 9, 10 తరగతి విద్యార్థులకు స్కాలర్‌షిప్ మంజూరు చేస్తున్నదని, సకాలంలో ఆన్‌లైన్ చేయకపోవడంతో సుమారు 50మంది విద్యార్థులు నష్టపోయారని ఆరోపించారు. అనంతరం కలెక్టర్ కోయ శ్రీ హర్షకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ఖాజామైనోద్దీన్, ఎస్ఎంసీ చైర్మన్ వాహిద్ హుసేన్, నాయకులు ఫయాజ్ ఖురేషి, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సును ఢీకొన్న టిప్పర్

- పలువురికి స్వల్ప గాయాలు

కోస్గి: పట్టణ శివారులో బుధవారం రాత్రి ఆర్టీసీ బస్సు, టిప్పర్ ఢీకొన్న ఘటనలో ప్రయాణికులకు స్వల్పగాయాల్యాయి. తాండూర్ ఆర్టీసీ డిపోకు చెందిన బస్సు మహబూబ్‌నగర్ నుంచి తాండూర్‌కు ప్రయాణికులతో బయలుదేరింది. ఈ క్రమంలో కోస్గి పట్టణ శివారులోని ఓ చాయ్ దుకాణం ఎదుట రోడ్డు పనుల్లో ఉన్న ఓ టిప్పర్ రాంగ్ రూట్‌లో వచ్చి బస్సును ఢీకొట్టింది. దీంతో బస్సులో ఉన్న కొందరు ప్రయాణికులు స్వల్పంగా గాయలపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

డీకే అరుణకు సన్మానం



డీకే అరుణను సన్మానిస్తున్న నాయకులు

నారాయణపేట రూరల్: హైకోర్టు తీర్పును అనుసరించి కేంద్ర ఎన్నికల సంఘం సూచనలతో ఎమ్మెల్యేగా ఎన్నికైన డీకే అరుణను బుధవారం జిల్లాకు చెందిన బీజేపీ నాయకులు కలుసుకుని అభినందించారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించి, మిఠాయిలు తినిపించారు. రాబోయే ఎన్నికల్లో పాలమూరు ఉమ్మడి జిల్లాలో బీజేపీ విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో సత్యాయాదవ్, ఉమేష్‌కుమార్, శ్రీనివాస్, అంజి, పాండు పాల్గొన్నారు.

నామాజీకి సన్మానం..

నారాయణపేట టౌన్: జిల్లా కేంద్రంలో బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకులు నాగురావు నామాజీ క్రమశిక్షణ సంఘం సభ్యుడిగా నియమితులైన నాగురావు నామాజీని బుధవారం జిల్లా బీజేపీ పగుడాకుల శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షుడు రాఘురామయ్యగౌడ్ ఘనంగా సన్మానించి మిఠాయి తినిపించారు.

రాష్ట్రస్థాయి క్రీడా పాఠశాలకు ఎంపికైన విద్యార్థులు



క్రీడాకారులను సన్మానిస్తున్న తహసీల్దార్ సువర్ణరాజు

మక్తల్: రాష్ట్రస్థాయి క్రీడాపాఠశాలకు మక్తల్ చెందిన విద్యార్థులు ఎంపికైనట్లు రిటైర్డ్ పీఈటీ గోపాలం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గం నుంచి ఆరుమంది బాలబాలికలు క్రీడా పాఠశాలకు ఎంపికైనట్లు చెప్పారు. ఎంపికైన వారిని తహసీల్దార్ సువర్ణరాజు క్రీడాకారులకు శాలువాతో సన్మానం చేశారు.

సమగ్రశిక్షా ఉద్యోగుల వినూత్న నిరసన



చిన్నారులకు వినతిపత్రం అందిస్తున్న సమగ్రశిక్ష ఉద్యోగులు

నారాయణపేట రూరల్ : సమగ్రశిక్ష ఉద్యోగుల రెండోరోజూ తమ నిరసన వ్యక్తం చేశారు. స్థానిక వివేకానంద మున్సిపల్‌పార్క్ వద్ద బుధవారం రిలేదీక్షలో భాగంగా శ్రీ కృష్ణుడి వేశాధారణలో ఉన్న చిన్నారులకు వినతిపత్రం అందించి వినూతన్నంగా నిరసన వ్యక్తం చేశారు. వీరికి మద్దతు తెలిపిన పీవైఎల్, యూటీఎఫ్ నాయకులు మాట్లాడుతూ.. ఏళ్లతరబడి వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని, మినిమం టైం స్కేల్ ఇవ్వడం లేదని వాపోయారు. ఉద్యోగభద్రత కల్పించి, రెగ్యూలర్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీవైఎల్ నాయకులు కాశీనాథ్, టీపీటీఎఫ్ నాయకులు రెడ్డప్ప, గోపాల్, జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యూరియా కొరతతో ఇబ్బందులు

మరికల్: మండలంలో గతకొన్నిరోజుల నుంచి యూరియా కొరత రైతులను ఇబ్బందులకు గురిచేస్తుంది. గతమూడురోజుల నుంచి కురుస్తున్న ముసురు వర్షాలతో రైతులు పత్తి, వరి పంటలకు యూరియా ఎక్కువగా డిమాండ్ చేయడంతో ఫర్టిలైజర్ దుకాణాల్లో లభించడం లేదు. సింగిల్‌విండో కార్యాలయల్లో అధికారులు యూరియాను పంపిణీ చేయకపోవడంతో రైతులు ప్రైవేట్ ఫర్టిలైజర్ దుకాణాలను సంప్రందించడంతో 50కేజీల యూరియా బస్తా రూ. 250 ఉంటే రూ. 300 రైతులకు విక్రయిస్తున్నారు. ఈ విషయంపై వ్యవసాయశాఖ అధికారులు స్పందించి అధిక ధరలకు విక్రయిస్తున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



పేటలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో చిన్నారుల వేషధారణ

నారాయణపేట రూరల్: పట్టణంలోని శ్రీసాయి, కృష్ణవేణి, బ్రిలియంట్ తదితర ప్రైవేట్ పాఠశాలల్లో కృష్ణాష్టమి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులు ప్రత్యేక వేషధారణతో అలరించారు. అనంతరం సాయంత్రం ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు.

మరికల్: మండలంలోని శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారి విద్యార్థులు గోపికల వేషధారణాలతో ఆటపాటలతో అలరించారు. అనంతరం కృష్ణుడి వేషంలో ఉన్న విద్యార్థులు ఊట్టుకొట్టారు.

ఊట్కూరు: మండలంలోని ఏర్గాట్‌పల్లి అంగన్వాడీ కేంద్రంలో బుధవారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు గోపికలు, శ్రీకృష్ణుడి వేషధారణలో నృత్యాలు చేస్తూ ఆకట్టుకున్నారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులు ఉట్టిని కొట్టారు. సూపర్‌వైజర్ గీత, అంగన్వాడీ టీచర్ సావిత్రిబాయి పాల్గొన్నారు.

ధన్వాడ: మండల కేంద్రంలో బుధవారం శ్రీ కృష్ణాష్టమిని ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎంపీపీఎస్ పాఠశాలలో విద్యార్థులు గోపికలు, శ్రీకృష్ణుడి వేషధారణలో ఉట్టినికొట్టి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బాల్‌రాజు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మక్తల్: పట్టణంలోని కృష్ణావేణి పాఠశాలలో బుధవారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారి విద్యార్థులు గోపికల వేషధారణాలతో ఆటపాటలతో అలరించారు. అదేవిధంగా మండలంలో జక్లేర్, పంచలింగాల గ్రామాలతోపాటు మరికొన్ని గ్రామాల్లో కృష్ణాష్టమిని ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా పట్టణంలోని వేణుగోపాల స్వామి ఆలయంలో భక్తులు పస్పుల వద్ద కృష్ణానది నుంచి జల్దిబిందేతో పుష్కరనీటిని తీసుకొచ్చి స్వామివారికి పూజలు చేశారు.



మక్తల్‌లో..

మద్దూరు: కొడంగల్ నియోజకవర్గంలోని అన్నిమండలాల్లో, గ్రామాల్లో గురువారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించుకోవాలని అఖిలభారత యాదవ మహాసభ నియోజకవర్గ సంఘం అధ్యక్షుడు బస్వరాజ్, ఉపాధ్యక్షుడు వేణుగోపాల్, కార్యదర్శి రాములు, లాలప్ప తదితరులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

నర్వ: మండల కేంద్రంలో వేణుగోపాలస్వామి ఆలయంలో గురువారం నుంచి శ్రీకృష్ణాష్టమి ఉత్సవాలు ప్రారంభమవుతున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. గురువారం ఉదయం 11గంటల నుంచి సాయంత్రం అలంకరణ, ప్రత్యేక పూజాకార్యక్రమాలు, రాత్రికి అఖండభజన ఉంటుందన్నారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

మాగనూర్: శ్రీకృష్ణాష్టమి వేడుకల సందర్భంగా మండల కేంద్రంలో మార్గదర్శి విద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. చిన్నారులు వేషధారణలో అలరించారు. కరస్పాండెంట్ నర్సింహులు, ప్రహ్లాద్‌రెడ్డి, హెచ్‌ఎం వనీత, నాగేశ్వరి, రమేష్‌గౌడ్, ఆకాష్, మహేష్, వెంకటయ్య పాల్గొన్నారు.

కోస్గి: కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా బుధవారం మండల పరిధిలోని సర్జఖాన్‌పేట జెడ్పీ ఉన్నతపాఠశాలలో విద్యార్థుల వేడుకలు ఎంతగానో అలరించాయి. పాఠశాల ఆవరణలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఉట్టి కొట్టారు.



కోస్గిలో ఉట్టికొడుతున్న విద్యార్థులు



మరికల్‌లో..



మాగనూర్‌లో..